# బడి పిలుస్తోంది - 4

పల్లవి : గవర్నమెంటు బడి పిలుస్తోందిరన్నో ఒరే నాయనా
చెవులు మూసుకుని వింటావేందిరో ఒరే నాయనా ..గవర్నమెంట్..

చరణం: ఇక్కడ చదువేం చెప్తారనుకుని
ఎక్కడెక్కడో చేరుస్తుంటరు ..2..
బస్సులెక్కి దర్జాగ పోతరు
బ్యాగులే మోతగ మోస్తుంటరు ..2..
వేలకు వేలు ఖర్చు పెడ్తరు
వేళకు భోజనమసలు చేయరు ..2..
కొత్తది వింతగ కనబడుతుంటది
పాతే ఒక రోతవ్వుతుంటది ..2.. హెయ్

అంతకు మించిన చదువే చెబుతరురో మా ప్రభుత్వ బడిలో
అంతకంతకు ఎదిగే పోతవురో మా ప్రభుత్వ బడిలో ..అంతకు.
..గవర్నమెంటు..

చరణం: బస్సులో తిరగను గంటలు పోతయి
చదువులు మొత్తం సతమతమవుతవి ..2..
రుద్దుడు రుబ్బుడు చదువులే అవి
రోజంతా తల తిరుగుడే మరి ..2..
టెక్నోలన్నీ టెక్కులవుతవి
సోషల్ మోవ్‌మెంట్ సప్పబడతది ..2..
ఆటలు పాటలు అటనెక్కుతయి
నైపుణ్యాలు నీరుగారతయి ..2.. హెయ్

అందుబాటైన నాణ్యత విద్యేరో మా ప్రభుత్వ బడిలో
అనుభవం తోటి అందే చదువేరో మా ప్రభుత్వ బడిలో ..అందు..
..గవర్నమెంటు..

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com

చరణం: ఆడపిల్లలకు ఖర్చు చేయడం
ఎందుకనుకుని ఈడకు పంపుతరు ..2..
అబ్బాయిలను అందలమెక్కించి
ఆవూరు ఈవూరంపుతుంటరు ..2..
డబ్బుల స్కూళ్ళు టాపులు చెప్తవి
పర్సెంటేజిలు పక్కనెడతవి ..2..
ఫలితాలొస్తే ముందుండేది
మా బడి పిల్లలే తెలుసుకోండయా ..2.. హెయ్

దూరపు కొండలు నున్నగ కనబడురో ఒరే నాయనా
జేబులు గుల్లై చతికిల బడతరురో ఒరే నాయనా

పల్లవి : గవర్నమెంటు బడి పిలుస్తోందిరన్నో ఒరే నాయనా
ఉచితంగా చదువందిస్తుందిరో ఒరే నాయనా

పల్లవి : గవర్నమెంటు బడి పిలుస్తోందిరన్నో ఒరే నాయనా
నాణ్యమైన విద్యనందిస్తుందిరో ఒరే నాయనా

నాణ్యమైన విద్యనందిస్తుందిరో ఒరే నాయనా
నాణ్యమైన విద్యనందిస్తుందిరో ఒరే నాయనా
నాణ్యమైన విద్యనందిస్తుందిరో ఒరే నాయనా

బడి పిలుస్తోంది బడి పిలుస్తోంది

రచన
వి.నాగమూర్తి

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com